# రాష్ట్ర ప్రణాళికలు

10వ ప్రణాళిక (2002-2007)

1. 10వ పంచవర్ష ప్రణాళిక నిర్ణయించిన ప్రధాన లక్ష్యాలు?

**జ:రాష్ట్ర స్థూల ఆదాయంతో పాటు తలసరి ఆదాయాన్ని పెంచటం, జనాభాను అదుపుచే యటం, సంపూ ర్ణ అక్షరాస్యతను సాధించటం.**

2. 10వ ప్రణాళిక పరివ్యయం ఎంత?

**జ:₹ 46,614 కోట్లుగా నిర్ణయించారు. తర్వాత దీన్ని సవరించి 49 శాతం అధిక వ్యయ నిధి కేటాయింపుల తో 69,511.66 కోట్లకు పెంచారు.**

3. 10 వ ప్రణాళికలో కేంద్రం వాటా ఎంత?

**జ:₹ 6,132 కోట్లు**

4. 10వ ప్రణాళిక వాస్తవ ఖర్చు ఎంత?

**జ:62,176.83 కోట్లు (పరివ్యయంలో 89.45 శాతం)**

5. 10వ ప్రణాళిక మధ్యలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఏది?

**జ:కాంగ్రెస్ ప్రభుత్వం (వైఎస్ఆర్ సీఎంగా)**

6. 10వ ప్రణాళికలో అత్యధిక వ్యయం ఏ రంగానికి చేశారు?

**జ:నీటిపారుదల రంగం (36.14 శాతం)**

7. 10వ ప్రణాళికలో ఇతర అధిక వ్యయాలు ఏ రంగాలకు చేశారు?

**జ:సాంఘిక సేవలు (26.52 శాతం),**

**విద్యుత్ శక్తి (11.82 శాతం)**

8. 10వ ప్రణాళికలో పరివ్యయం కేటాయించని రంగం ఏది?

**జ:సమాచారం (కమ్యూనికేషన్)**

9. 10వ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం ఎంతగా నిర్ణయించారు? **జ: 6.8 శాతం**

10. 10వ ప్రణాళిక సాధించిన వృద్ధిరేటు?

**జ:8.33 శాతం**

11. వ్యవసాయ రంగంలో సాధించిన వృద్ధిరేటు ఎంత? **జ: 4.68 శాతం**

12. పారిశ్రామిక రంగంలో సాధించిన వృద్ధిరేటు? **జ: 11.49 శాతం**

13. సేవారంగంలో సాధించిన వృద్ధిరేటు?

**జ:8.86 శాతం**

14. జలయజ్ఞం ఎపుడు ప్రారంభించారు?

**జ:2004 అక్టోబర్‌లో**

15. జలయజ్ఞం ఉద్దేశం?

**జ:2010 నాటికి రాష్ట్రంలో అదనంగా కోటి ఎకరాలకు సాగునీరు అందించడం, 21.30 ల క్షల హెక్టార్లకు ఆయకట్టను స్థిరీకరించడం.**

16. గ్రామీణ సమస్యలు తెలుసుకుని, పరిష్కరించడానికి 2004లో ప్రవేశపెట్టిన పథకం? **జ: రాజీవ్ పల్లెబాట**

17. రాజీవ్ పల్లెబాట ఎక్కడ ప్రారంభించారు?

**జ:రంగారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామం**

**2004, జూన్ 13న**

18. రాజీవ్ పల్లెబాట సమస్యల పరిష్కార మార్గం?

**జ:గ్రామీణ ప్రాంత సమస్యలను ఫిర్యాదుల రూపంలో స్వీకరించి నిర్దుష్ట కాలపరిమితి లోపు పరిష్క రించడం**

19. రాజీవ్ పల్లెబాటలో ఏ అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు?

**జ:మంచి నీటి సదుపాయం, గ్రామీణ రోడ్లు, పాఠశాలలు, విద్యుత్ శక్తి మొదలైనవి.**

20. 'రాజీవ్ నగరబాట' ఎక్కడ నుంచి ప్రారంభించారు?

**జ:రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ (2005 జనవరి 9)**

21. రాజీవ్ నగరబాట ఉద్దేశం?

**జ:పట్టణ ప్రాంత సమస్యలు పరిష్కరించడం**

22. రాజీవ్ యువశక్తిని ఎపుడు ప్రారంభించారు? **జ: 2004, నవంబర్ 19**

23. రాజీవ్ యువశక్తి ఉద్దేశం?

**జ:18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న వారికి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాట్లకు అవసరమైన ఆర్థి క సహాయం అందజేయడం.**

24. ఇందిర ప్రభ పథకం ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:2004, నవంబర్ 19** గుంటూరు జిల్లాలోని సిరిగొండాయపాలెం గ్రామంలో.

25. ఇందిర ప్రభ పథకం ఉద్దేశం?

**జ:ప్రభుత్వం పంచిన అసైన్డ్ భూములను ₹500 కోట్ల నిధితో వ్యవసాయ యోగ్యం గా అభివృద్ధి చేయడం**

26. ఇందిర ప్రభ పథకానికి నిధులు మంజూరు చేసేవారు?

**జ:** సమగ్ర భూ అభివృద్ధి ప్రాజెక్ట్ (సీఎల్‌డీపీ)లో భాగంగా నాబార్డ్ నిధులు అందిస్తుంది.

27. ఈ పథకంలో ముఖ్య లబ్ధిదారులు?

**జ:ఎస్సీ, ఎస్టీలు**

28. రాజీవ్ గృహకల్ప ఎక్కడ ప్రారంభించారు?

**జ:రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ (2006, జనవరి 9)**

29. రాజీవ్ గృహకల్ప ఉద్దేశం?

**జ:పట్టణ ప్రాంత నిరుపేదలకు అపార్ట్‌మెం ట్‌ల్లో ఫ్లాట్లు నిర్మించి కేటాయించడం**

30. రాజీవ్ గృహకల్ప పథకానికి అర్హత?

**జ:వార్షిక ఆదాయం రూ.36,000 మించకూడదు.**

31. రాజీవ్ స్వగృహ ఎక్కడ ప్రారంభించారు?

**జ:రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్**

**(2006 సెప్టెంబర్ 1న)**

32. రాజీవ్ స్వగృహ పథకం ఎవరికి ఉద్దేశించారు?

**జ:పట్టణాల్లో మధ్య తరగతి ఆదాయ వర్గాల వారికి (మార్కెట్ ధర కంటే 25 శాతం తక్కువ ధరకు ఇళ్లు నిర్మించి ఇస్తారు)**

33. రాజీవ్ స్వగృహ పథకం ప్రత్యేకత?

**జ:5 లక్షల లోపు జనాభా ఉన్న పట్టణాల్లో విడి విడిగా ఇళ్లు నిర్మించి ఇస్తారు. అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో అపార్టుమెంట్లలో ఫ్లాట్లు నిర్మించి ఇస్తారు.**

34. రాజీవ్ అభ్యుదయ యోజన ఎప్పుడు ప్రారంభించారు?

**జ:2005లో (వెనుకబడిన తరగతులవారి కోసం)**

35. రాజీవ్ అభ్యుదయ యోజన వల్ల ప్రయోజనం?

**జ:వృత్తి నైపుణ్యం మెరుగుపరచుకోవడానికి అవసరమైన శిక్షణ ఇస్తారు, బ్యాంకుల నుంచి రుణాలు అంది స్తారు.**

36. పొలంబడి పథకం ఎక్కడ నుంచి ప్రారంభించారు?

**జ:తూర్పుగోదావరి జిల్లా తొర్రేడు గ్రామంలో (2005 జూన్ 1న)**

37. పొలంబడి పథకం ఉద్దేశం?

**జ:రాష్ట్ర రైతులకు ఆధునిక వ్యవసాయం, నీటి యాజమాన్య నిర్వహణ, పర్యావరణ పరి రక్షణ...అంశాల పై శిక్షణ ఇస్తారు.**

38. పొలంబడి ప్రతి మండలంలో ఎన్ని నెలలకు ఒకసారి నిర్వహించాలి? **జ: 6 నెలలు**

39. 'అంబేద్కర్ జీవనధార' పథకం ఎప్పుడు ప్రారంభించారు? **జ: 2005 ఏప్రిల్ 14**

40. అంబేద్కర్ జీవనధార ఉద్దేశం?

**జ:500 మంది నివసించే దళిత ప్రాంతాలకు రక్షిత మంచినీటిని అందించడం**

41. భూ భారతి పథకం ఎక్కడ ప్రారంభించారు?

**జ:నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో 2006, నవంబర్ 1న**

42. భూ భారతి పథకం ప్రత్యేకత?

**జ:ఉపగ్రహ సమాచారంతో భూ సంబంధ ఫొటోలు సేకరించి కంప్యూటరీకరించడం**

**Note:** దేశంలోనే తొలి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో దీన్ని అమలు చేస్తున్నారు.

43. పశుక్రాంతి పథకం ఎక్కడ ప్రారంభించారు?

**జ:కడప జిల్లా పులివెందుల**

(2007 సెప్టెంబర్ 6న)

44. పశుక్రాంతి పథకం ఉద్దేశం?

**జ:దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబా లకు 50 శాతం సబ్సిడీపై 2 పశువులు చొప్పున పంపిణీ చేస్తారు.**

45. ప్రస్తుతం గొర్రెలు, మేకలు మొదలైన వా టిని ఏ పథకం కింద పంపిణీ చేస్తున్నారు?

**జ:జీవ క్రాంతి పథకం**

46. 'ఇందిరాగాంధీ పశువ్యాధి నిర్ధారణ చికిత్స కేంద్రా'న్ని ఎక్కడ స్థాపించారు?

**జ:కడప దగ్గర రూ.100 కోట్లతో**

47. ప్రజాపథం ఎప్పుడు ప్రారంభించారు?

**జ:2005, ఏప్రిల్ 14న**

48. ప్రజాపథం ఉద్దేశం?

**జ:ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రాధాన్యం ఉన్న సమస్యలు తెలుసుకోవ డానికి ఉమ్మడి వేది క కోసం**

**Note:** ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడం ఈ పథకం లక్ష్యం.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

49. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభించారు?

**జ:10వ ప్రణాళికా కాలం (2006, ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లాలోని బండ్లపల్లి గ్రామంలో)**

50. రాష్ట్రంలో ఎన్ని జిల్లాల్లో NREGS అమలవుతోంది?

**జ:22 జిల్లాల్లో (హైదరాబాద్ తప్ప)**

51. భారతదేశ వ్యాప్తంగా ఎన్ని జిల్లాల్లో NREGS అమలవుతోంది?

**జ:619 జిల్లాల్లో**

52. NREGS చట్టాన్ని ఎప్పుడు చేశారు?

**జ:2005 ఆగస్ట్ 25**

53. దేశంలో చట్ట హోదా పొందిన ఏకైక పథకం ఏది? జ: MGNREGS

54. MGNREGS ప్రకారం ఏడాదిలో ఎన్ని రోజులు ఉపాధి కల్పించాలి?

**జ:కనీసం 100 రోజులు**

55. MGNREGS కు నిధుల కేటాయింపులు ఎవరి వాటా ఎంత?

**జ:కేంద్రం– 90 శాతం, రాష్ట్రం –10 శాతం**

56. MGNREGS లో విలీనమైన పథకాలు ఏవి?

**జ:**1. NFWP (National Food for Wo rk Programme)

2. SGRY (Sampurna Grameena Rozgari Yojana)

57. NREGS ను భారత ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది? **జ: 2004లో**

58. NREGS ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు? **జ: 2006, ఫిబ్రవరి 2**

59. NREGS యాక్ట్ ప్రకారం ప్రతి రాష్ట్రం ఎన్ని నెలల్లోపు ఈ కార్యక్రమం అమలు చేయాలి? **జ: 6 నెలలు**

60. NREGS ను రూపొందించినవారు?

**జ:ప్రొఫెసర్ జీన్ డ్రీజ్ (బెల్జియం దేశస్థుడు)**

61. NREGS ను ప్రస్తుతం ఎలా పిలుస్తున్నారు?

**జ:మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ (2009, అక్టోబర్ 2 నుంచి)**

62. ఎన్ఆర్ఈజీఎస్ పథకం అమలు బాధ్యత ఎవరిది? **జ: రాష్ట్ర ప్రభుత్వానిది**

63. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకాన్ని ఎన్ని దశల్లో అమలు చేశారు? **జ: 3 దశల్లో**

1. 2006, ఫిబ్రవరి 2న –13 జిల్లాల్లో
2. 2007, మేలో – 6 జిల్లాల్లో
3. 2008 ఏప్రిల్ 1న – 3 జిల్లాల్లో

64. 2007లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం అమలులో ఉత్తమ రాష్ట్రం, ఉత్తమ జిల్లా, ఉత్తమ మండలంగా ఎంపికైనవి ఏవి?

**జ:ఉత్తమరాష్ట్రం – ఆంధ్రప్రదేశ్**

**ఉత్తమ జిల్లా – ఖమ్మం**

**ఉత్తమ మండలం–వైరా (ఖమ్మంజిల్లా)**

65. 2008లో NREGS అమలులో ఉత్తమ రాష్ట్రం ఏది? **జ: రాజస్థాన్**

66. 2008లో NREGS రాష్ట్రంలో ఉత్తమ జిల్లా ఏది? **జ: చిత్తూరు**

67. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో వేతనాలు దేని ఆధారంగా నిర్ణయించారు?

**జ: కనీస వేతనాల చట్టం**

68. ఎన్ఆర్ఈజీఎస్ ప్రారంభంలో రోజువారీ వేతనం ఎంతగా నిర్ణయించారు?

**జ:₹ 65 (ప్రస్తుతం ₹100కు పెంచారు)**

69. నూతన వేతన రేట్లు ఎప్పుడు ప్రవేశపెట్టారు? **జ: 2011 జనవరి 1**

70. ప్రస్తుతం వేతనాన్ని ఎలా నిర్ణయిస్తున్నారు?

**జ:గ్రామీణ శ్రామికుల వినియోగ ధరల సూచీ ఆధారంగా** ($CPI_{RL}$- Consumer price Index at rural labour)

71. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద వేతన రేటు ఎంత?

**జ:₹121 (గతంలో ₹100 ఉండేది. ఫిబ్రవరి 2011 నుంచి ₹121)**

72. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎంజీఎన్‌ఆర్‌ఈ జీఎస్ పథకం కింద ఎన్ని పనిదినాలుగా నిర్ణయించారు?

**జ:125 రోజులు (గతంలో 100 రోజులు)**

73. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకానికి ఎన్నేళ్లు పూర్తయింది? **జ:ఐదేళ్లు (2011 ఫిబ్రవరి 2 నాటికి)**

74. దరఖాస్తు చేసుకున్న ఎన్ని రోజుల్లో ఉపాధి కల్పించాలి?

**జ:15 రోజులు (ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. 50 శాతం వేతనం)**

75. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో మహిళ లకు ఎంత శాతం రిజర్వేషన్ కల్పించారు?

**జ:33 శాతం**

76. 2011-12 కేంద్ర బడ్జెట్‌లో ఎంజీఎన్‌ఆర్‌ఈ జీఎస్ కు కేటాయించిన నిధులు?

**జ:40,000 కోట్లు**

77. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ చట్టం ప్రకారం ఎన్ని నెలలకు ఒకసారి తనిఖీలు నిర్వహించాలి? **జ: 6 నెలలు**